టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

టీఎస్సీపీఎస్ఈయూ టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

ఖిలావరంగల్, ఫిబ్రవరి 27: టీఎస్సీపీఎస్ఈయూ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన టేబుల్ క్యాలెండర్‌ను మంగళవారం కలెక్టర్ పీ ప్రావీణ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు కే రవీందర్‌రెడ్డి పలు అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు గ్యారెంటీల అమలుతోపాటు సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కూనమళ్ల శ్రీనివాసరావు, కోశాధికారి వీ రాజేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గన్నారపు బుచ్చన్న, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సోనబోయిన రవిచంద్ర, రాష్ట్ర కార్యదర్శులు ఎన్ నర్సమ్మ, ఎస్‌కే అష్జల్, జిల్లా బాధ్యులు ఆసిఫ్, బీ జగదీశ్వర్, మనోహరి, జైషీల్, ఎం అనిల్‌కుమార్, నర్సంపేట, వరంగల్, ఖిలావరంగల్, రాయపర్తి, వర్ధన్నపేట మండలాల అధ్యక్షులు పాత శ్యామ్‌ప్రసాద్, సందీప్, ఎం నవీన్‌కుమార్, బత్తుల నర్సయ్య, ఎం శరత్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ శ్రవణ్‌కుమార్

కాశీబుగ్గ, ఫిబ్రవరి 27: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సంరక్ష సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ దిడ్డి శ్రవణ్‌కుమార్ సూచించారు. 19వ డివిజన్ ఓసిటీలో మంగళవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ఉచితంగా డయాబెటిక్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు నెలలకోసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఓని భాస్కర్ పాల్గొన్నారు.

హైకోర్టు ఏజీపీగా కట్టా రాధా సందీప్తిరెడ్డి

రాధా సందీప్తిరెడ్డికి బొకే ఇస్తున్న నాయకులు

వరంగల్ లీగల్, ఫిబ్రవరి 27: హైకోర్టు ఏజీపీగా కట్టా రాధా సందీప్తిరెడ్డి నియమితులయ్యారు. జఫర్‌గఢ్ మండలం వెంకటాపూర్‌కు చెందిన ఆమె బీటెక్, పీజీడీసీఎల్ అండ్ ఐపీఆర్ డిప్లొమాతోపాటు కేయూలో ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం క్రిమినల్ లా పూర్తి చేసి, హనుమకొండలో న్యాయవాదిగా పనిచేస్తున్నారు. ఆమె సేవలను గుర్తించిన ప్రభుత్వం హైకోర్టు ఏజీపీగా నియమించింది. ఆమెకు టీపీసీసీ సెక్రటరీ మార్నేని వెంకటేశ్వర్‌రావు, ఐనవోలు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేటే చిరంజీవి, యూత్ కాంగ్రెస్ లీడర్ కట్టా రవీందర్‌రెడ్డి, పార్టీ ఐనవోలు మండల అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ బొకే అందించి అభినందించారు.

ఎస్సై విజయ్‌కుమార్‌కు సీపీ అభినందనలు

సుబేదారి, ఫిబ్రవరి 27: ఇటీవల లక్నోలో నిర్వహించిన పోలీస్ డ్యూటీ మీట్‌లో స్వర్ణ పతకాన్ని సాధించిన ఎస్సై విజయ్‌కుమార్‌ను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు. మంగళవారం సీపీ కార్యాలయంలో ఆయన్ను సీపీ శాలువాతో సన్మానం చేశారు. కాగా వరంగల్ ట్రాఫిక్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణ మంగళవారం సీపీ కార్యాలయంలో సీపీని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఎంపీడీవోకు ఎంపీటీసీల సన్మానం

శాయంపేట, ఫిబ్రవరి 27: ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో ఫణిచంద్రను పలువురు ఎంపీటీసీలు మంగళవారం సత్కరించారు. మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాశ్, ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్, రఘుసింగ్, ఎంపీవో రంజిత్‌కుమార్ పాల్గొన్నారు. అలాగే, శాయంపేట సీఐగా బాధ్యతలు చేపట్టిన రంజిత్‌రావును కూడా శాయంపేట ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాశ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Wanted PRO's for Degree and Junior College Admissions (20 years Experience) Cont: **8121554649, 9391660036.**
NTW-323172

★Urgent Requirement for ICIC, HDFC, AXIS, INDUSIND Bank's Loans. Need Exp. & Fresher Female Tele-Callers, Sal+Inc. etc., Job Location: HNK, Cont: **+91 8712312528.**
NTW-5693

★**హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను,** పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319447

CHANGE OF NAME

★**I, SYED KHAJA ZAINULABDDIN JAVID,** R/o. 3-1-279/3, Kakatiya Cly., Hanamkonda, TS. I am Changing My Father Name from SYED KHAJA ABDUL RASHEED to (Late) SYED ABDUL RASHEED QUADRI.
NT-311632

CHANGE OF NAME

I, **VULLI KIRANKUMAR, S/o. VULLE KRISHANAIAH** (New Name), previously called **VULLE KIRAN KUMAR, S/o. VULLE KRISHANAIAH** (Old Name), and R/o. H.No. 5-1-99/3, Seva Nagar, Maripeda Banglow, Beside Old Indane Gas, Maripeda Mandal, Mahabubabad Dist.-506315, T.S., India. and solemnly declare

PLOT FOR SALE

★2 ఎకరాల 23 గుంటల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. రామప్ప గుడికి 1.5 kms సమీపంలో, వెంకటాపూర్, ములుగు (D), వరంగల్. సంప్ర: 8686589800.
NTW-323173

★**హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ,** బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

అందరూ ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉండాలి

కలెక్టర్ సిక్తా పట్నాయక్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

హనుమకొండ, ఫిబ్రవరి 27: ప్రతి ఒక్కరూ ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉండాలని హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం సుబేదారిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్‌బీఐ ఆధ్వర్యంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఆర్థిక అక్షరస్యత-అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్ లావాదేవీలపై అవగాహన కలిగి ఉండి, ఆర్థిక మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు పొదుపు అలవాటు చేసుకోవాలన్నారు. అనంతరం ఆర్థిక అక్షరాస్యత-అవగాహన పుస్తకాన్ని ఆవిష్కరించారు. పాఠశాల విద్యార్థుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ రఘునాథ్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఎం హరిప్రసాద్, బీసీ వెల్ఫేర్ డీడీ రాంరెడ్డి, పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ శ్రీనివాస్, జిల్లా ఫైర్ ఆఫీసర్ భగవాన్‌రెడ్డి, హెచ్ఎం నెహ్రూ పాల్గొన్నారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

మార్చి నెలలో జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో పదో తరగతి పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లకు అవగాహన నిర్వహించారు. డీఈవో డాక్టర్ అబ్దుల్ హై, ఏసీజీఈ చలపతిరావు, ఎంఈవోలు పాల్గొన్నారు.

'న్యూ ఇండియా లిట్రసీ'ని విజయవంతం చేయాలి

త్వరలో ప్రారంభం కానున్న న్యూ ఇండియా లిట్రసీ కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రోగ్రాం ప్రారంభంపై సన్నాహక సమావేశం నిర్వహించారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. వయోజన విద్య ప్రాజెక్ట్ ఆఫీసర్ తుమ్మ రమేశ్‌రెడ్డి, డీఈవో అబ్దుల్ హై, జడ్పీ సీఈవో విద్యాలత, అడిషనల్ డీఆర్‌డీవో శ్రీనివాసరావు, డీపీవో లక్ష్మీ రమాకాంత్, అధికారులు రాంరెడ్డి, నిర్మల పాల్గొన్నారు.

ఈవీఎంల మొదటి దశ తనిఖీ

కలెక్టరేట్‌లో 25 అదనపు ఈవీఎంల (కంట్రోల్ యూనిట్లు) మొదటి దశ తనిఖీ ప్రక్రియను రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్‌జీ చేపట్టారు. అనంతరం అదనపు ఈవీఎంలను పోలీస్ భద్రత మధ్య వరంగల్ ఎనుమాముల మార్కెట్ స్ట్రాంగ్ రూములకు తరలించారు. కలెక్టరేట్ ఏవో కుసుమ సత్యనారాయణ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఏవీఎన్వీ ప్రసాదరావు, డీటీలు కొండూరి సంతోష్, జన్ను శ్యామ్, దేవులపల్లి రామకృష్ణ, సిబ్బంది అన్వేశ్, రవి, రాజకీయ పార్టీల ప్రతినిధులు నేహాల్, రజినీకాంత్, మణి, లక్ష్మణ్, సునీల్, జైపాల్‌రెడ్డి, వెంకట్, సయ్యద్ ఫైజుల్లా పాల్గొన్నారు.

అత్తింటి వేధింపులకు వివాహిత బలి

వర్ధన్నపేట, ఫిబ్రవరి 27 : అదనపు కట్నం కోసం అత్తింటి వేధింపులు భరించలేక ఆరోగ్యం క్షీణించి ఓ వివాహిత మృతి చెందిన ఘటన ఇల్లంద గ్రామంలో జరిగింది. పోలీసులు, మృతురాలి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బేతి అర్చన(28)ను పది నెలల క్రితం వరంగల్‌కు చెందిన ఓ యువకుడికి ఇచ్చి వివాహం జరిపించారు. కొన్నాళ్ల నుంచి అదనపు కట్నం తేవాలని అర్చనను అత్తింటి వారు వేధిస్తుం డడంతో తిండి మానేసింది. ఆరోగ్యం క్షీణించడంతో రెండు రోజుల క్రితం తల్లిగారింటికి వచ్చింది. అర్చన ఆరోగ్య పరిస్థితి దారుణంగా మారడంతో మంగళవారం ఉదయం తల్లిదండ్రులు దవాఖానకు తీసుకెళ్లగా, వైద్యులు పరీక్షిస్తుండగానే మృతిచెందింది. యువతి తండ్రి వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

గ్రామీణ వైద్యుడు మృతి

సలావుద్దీన్(ఫైల్)

నల్లబెల్లి, ఫిబ్రవరి 27: గుండెపోటుతో గ్రామీణ వైద్యుడు మృతి చెందిన ఘటన రంగాపురంలో జరిగింది. ములుగు జిల్లా పస్రా గ్రామానికి చెందిన మహ్మద్ సల్లావుద్దీన్(50) పదిహేనేళ్ల క్రితం రంగాపురానికి వచ్చి ఆర్ఎంపీగా క్లినిక్ నిర్వహిస్తున్నాడు. సోమవారం అతడికి గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ములుగులోని ఏరియా దవాఖానలో చేర్పించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

అడ్డి, ఖరీదుదారులకు నోటీసులు

కాశీబుగ్గ, ఫిబ్రవరి 27 : ఎనుమాముల మార్కెట్ పరిధిలోని ఇద్దరు అడ్డి, ఖరీదుదారులకు మార్కెట్ కమిటీ కార్యదర్శి క్యారం సంగయ్య నోటీసులు జారీ చేశారు. మిర్చి యార్డులో అధికారులు తనిఖీలు నిర్వహించగా, జీరో వ్యాపారం చేస్తున్నట్లు పేర్కొన్నారు. సోమవారం రఘురామ ట్రేడర్స్ ఖరీదు వ్యాపారితోపాటు విశ్వసాయి అడ్డి కమీషన్ ఏజెంట్, మంగళవారం సంతోష ఎంటర్‌ప్రైజెస్ ఖరీదు వ్యాపారితోపాటు నవ్యశ్రీ అడ్డి కమీషన్ ఏజెంట్లకు నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. ఏడురోజుల్లో సమాధానం చెప్పాలని సూచించారు.

పలువురిపై కేసు నమోదు

ఖిలావరంగల్, ఫిబ్రవరి 27: ఉర్సుగుట్ట శివారులోని వ్యవసాయ భూమిలో హద్దులు తొలగించారని ఉర్సుకు చెందిన కే రామలీల మిల్స్‌కాలనీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సీసీ కెమెరాల్లో తోట నాగరాజు, సురేశ్‌తోపాటు మరికొంత మంది దృశ్యాలు ఉన్నాయని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆమె ఫిర్యాదు అందించగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మల్లయ్య మంగళవారం తెలిపారు. అలాగే, ఉర్సు శివారులోని కేఎస్ ట్రాక్టర్ షోరూం వద్ద వాచ్‌మెన్‌గా పని చేస్తున్న ఉప్పలయ్యను అతడి అల్లుడు కపిల్ రాయితో తలపై బలంగా కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. షోరూం సూపర్‌వైజర్ కిరణ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు.

గంజాయి పట్టివేత

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 27 : తెలంగాణ స్టేట్ నార్కోటిక్ బ్యూరో అధికారులు మట్టెవాడ పోలీసుల సహకారంతో స్పెషల్ ఆపరేషన్ ద్వారా వరంగల్ పాపయ్యపేట చమన్ వద్ద మంగళవారం కిలో గంజాయి పట్టుకున్నారు. అలాగే, గంజాయి సరఫరా చేస్తున్న షేక్ రాజుతోపాటు సేవిస్తున్న మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. తెలంగాణ నార్కోటిక్ బ్యూరో అధికారులు, మట్టెవాడ ఎస్సై విఠల్ బృందాన్ని వరంగల్ ఏసీపీ బోనాల కిషన్, వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ బారి అభినందించారు.

సెల్‌ఫోన్ల అప్పగింత

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 27: ఇద్దరు వ్యక్తులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను మట్టెవాడ పోలీసులు మంగళవారం బాధితులకు అప్పగించారు. దేశాయిపేటకు చెందిన మధుసూదన్, పోచమ్మమైదాన్‌కు చెందిన నూరోద్దిన్ సెల్‌ఫోన్లను పోగొట్టుకొని ఫిర్యాదు చేశారు. సీఈఐఆర్ ఫోర్టల్ ద్వారా ట్రేస్ అవుట్ చేసి ఫోన్లను బాధితులకు అప్పగించినట్లు సీఐ తుమ్మ గోపి తెలిపారు.

జిల్లా అటవీ అధికారి బదిలీ

ఖిలావరంగల్, ఫిబ్రవరి 27: అటవీ శాఖలో ఎనిమిది మంది జిల్లా అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ అటవీ అధికారిగా పని చేస్తున్న అర్పనను హైదరాబాద్‌కు బదిలీ చేయగా, ఆమె స్థానంలోకి ఏటూరునాగారంలో ఫారెస్టు డివిజనల్ అధికారిగా ఉన్న అంజ్ అగర్వాల్‌ను బదిలీ చేసినట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

- సైన్ బోర్డులు, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు
- వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య

ఖిలావరంగల్, ఫిబ్రవరి 27: రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ పీ ప్రావీణ్య అన్నారు. వరంగల్ కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు సరిగా లేనప్పుడు సైన్ బోర్డులు, అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. పట్టణాల్లో సరైన పార్కింగ్ స్థలాలు లేక రోడ్లపైనే వాహనాలు నిలుపుతున్నారన్నారు. ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ మాట్లాడుతూ హైవేలపై ఉండే దాబాలపై సమీప గ్రామాల్లోని దవాఖానల వివరాలు తెలియజేసే ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ అధికారి జితేందర్‌రెడ్డి, ఆర్డీవో లక్ష్మి, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారి ఇజ్జి గిరి, ఆర్టీసీ డీఆర్ఎం భానుకిరణ్, సీటీవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అర్హులందరికీ రుణాలు అందించాలి

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనకు అర్హత కలిగిన వారికి రుణం అందించేలా కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. కలెక్టరేట్‌లో జిల్లా మానిటరింగ్ కమిటీ మొదటి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో, పారదర్శకంగా పరిశీలించాలన్నారు. రూ.15 వేల విలువైన పనిముట్లను ప్రోత్సాహకంగా అందిస్తారన్నారన్నారు. జిల్లా పరిశ్రమల అధికారి నర్సింహమూర్తి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఆర్డీవో పీడీ కౌసల్యదేవి, డీఏవో ఉషాదయాళ్, బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, సివిల్ సప్లై అధికారి లావణ్య, డీపీవో కల్పన పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు పటిష్ట ప్రణాళికలు

మేయర్ గుండు సుధారాణి

సమీక్షలో మాట్లాడుతున్న మేయర్ గుండు సుధారాణి

వరంగల్, ఫిబ్రవరి 27: వేసవిలో గ్రేటర్ పరిధిలో తాగునీటి ఎద్దడి నివారణకు పటిష్ట ప్రణాళికలు చేయాలని మేయర్ గుండు సుధారాణి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కార్పొరేషన్‌లో ఆమె ఇంజినీర్లతో తాగునీటి సరఫరా, వర్షాకాలానికి ముందే నాలాల పూడికతీతపై సమీక్ష నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. మురికివాడలపై ప్రత్యేక దృష్టిసారించాలని ఆదేశించారు. ఎద్దడి ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలన్నారు. నీటి సరఫరాకు సంబంధించిన రూ.40లక్షల పనులను పూర్తి చేయాలన్నారు. ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, ఈఈలు బీఎల్ శ్రీనివాసరావు, రాజయ్య, శ్రీనివాస్, డీఈలు సంతోష్‌బాబు, సారంగం, రవికిరణ్, రవీందర్ పాల్గొన్నారు.

సామాన్యుడు కేంద్రంగా పరిశోధనలు జరగాలి

సదస్సులో మాట్లాడుతున్న కేయూ వీసీ రమేశ్

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 27: సామాన్యుడు కేంద్రంగా పరిశోధనలు జరగాలని కేయూ వీసీ తాటికొండ రమేశ్ అన్నారు. కేయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల, ఇండియన్ అకౌంటింగ్ అసోసియేషన్ వరంగల్ బ్రాంచ్ సంయుక్తంగా రెండు రోజుల జాతీయ సదస్సును సెమినార్ హాల్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వీసీ మాట్లాడుతూ క్షేత్ర స్థాయి నుంచి అభివృద్ధి జరగాలన్నారు. హైదరాబాద్ ఐసీఎస్ఎస్ఆర్ గౌరవ సంచాలకుడు ఆచార్య బీ సుధాకర్ రెడ్డి, ఆచార్య పీ అమరావేణి మాట్లాడారు. సెమినార్ డైరెక్టర్ రాజేందర్ ఎస్ నరసింహాచారి, పీ వరలక్ష్మి, కే రాజిరెడ్డి, కే ఓంప్రకాశ్, చింతకింది రాజేశం, పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

సాహిత్యానికి ఇతర శాస్త్రాలతో అవినాభావ సంబంధం

సాహిత్యానికి ఇతర శాస్త్రాలతో అవినాభావ సంబంధం ఉండాలని వీసీ రమేశ్ అన్నారు. తెలుగు విభాగాధిపతి ఆచార్య బన్న అయిలయ్య అధ్యక్షతన సెనేట్‌హాల్‌లో నిర్వహించిన జాతీయ సదస్సులో వీసీ పాల్గొని ప్రసంగించారు. పూర్వపు ఆచార్యులు స్ఫూర్తి ప్రదాతలు అని కొనియాడారు. విమర్శిని పరిశోధన పత్రికను రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి, ఆచార్య మల్లికార్జునరెడ్డి, శాతవాహన విశ్వవిద్యాలయ పూర్వపు వీసీ మహ్మద్ ఇక్బాల్ అలీ, తెలుగు అకాడమీ పూర్వపు సంచాలకులు ఆచార్య కొంకా యాదగిరి, విశ్రాంత ఆచార్యులు కాత్యాయనీ విద్మహే, డాక్టర్ గంగు కిషన్ ప్రసాద్ ఆవిష్కరించారు.

నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ..

- నేటి నుంచి ఇంటర్ పరీక్షలు..

హాజరు కానున్న 38,837 మంది విద్యార్థులు

హనుమకొండ సిటీ, ఫిబ్రవరి 27: ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమవుతున్నాయి. జిల్లాలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలకు జనరల్, ఒకేషనల్ కలిపి 38,837 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. 53 పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. పరీక్ష 9గంటల నుంచి 12గంటల వరకు ఉంటుందని, నిమిషం ఆలస్యమైనా అనుమతించరు. విద్యార్థులు ఉదయం 8.45 గంటల్లోగా పరీక్ష కేంద్రాల్లోకి చేరుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. 53 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 53 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, 40 మంది అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్లను నియమించారు. విద్యార్థులు www.tsbie.cgg.gov.in నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి గోపాల్ సూచించారు.

పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

గిర్మాజీపేట : పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని డీఈవో డీ వాసంతి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె ఉర్సుగుట్టలోని ఓ పాఠశాలలో సీఎస్, డీవోలకు పదో తరగతి పరీక్షల నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ జిల్లాలోని 54 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసారి భౌతిక-రసాయనశాస్త్రం, జీవశాస్త్రం పరీక్షలను వేర్వేరుగా నిర్వహిస్తారని వివరించారు. కార్యక్రమంలో ఏసీజీఈ, డీసీఈబీ సెక్రటరీ కృష్ణమూర్తి, రూట్ ఆఫీసర్లు, ఎంఈవోలు పాల్గొన్నారు.

12 మంది ఎస్సైల బదిలీ

సుబేదారి, ఫిబ్రవరి 27: వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో మంగళవారం 12మంది సబ్ ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ సీపీ అంబర్ కిషోర్ ఝా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. నర్సంపేట ఎస్సై ఎస్.రవి జఫర్‌గఢ్, ఇక్కడ పనిచేస్తున్న ఎం.మహేందర్ నెక్కొండ, ఇదే స్థానంలో పనిచేస్తున్న జానీపాషా గీసుగొండ, వీఆర్‌లో ఉన్న డి.నరేశ్ రఘునాథపల్లి, ఇక్కడ ఉన్న సీహెచ్.రఘుపతి ఖానాపూర్, ఇక్కడ పనిచేస్తున్న బి.మాధవ్ నర్సంపేట, జనగామలో పనిచేస్తున్న జి.అరుణ్ చెన్నారావుపేట, వీఆర్‌లో ఉన్న ఎం రాజేందర్ చిల్పూర్, ఇదే స్థానంలో పనిచేస్తున్న బి.వినయ్‌కుమార్ స్టేషన్ ఘన్‌పూర్, నర్సంపేటలో పనిచేస్తున్న చింత రాజులింగాల ఘన్‌పూర్, ఇక్కడ పనిచేస్తున్న బి.ప్రవీణ్‌కుమార్ వీఆర్, కేయూసీలో పనిచేస్తున్న బి.విజయ్‌కుమార్ వీఆర్‌కు బదిలీ అయ్యారు.

కాలిపోయిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్..

ఎండిపోయిన మక్కజొన్న పంట

మరమ్మతుకు వచ్చిన ట్రాన్స్‌ఫార్మర్.. నెర్రెలుబారిన చేను

చెన్నారావుపేట, ఫిబ్రవరి 27: విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయినా అధికారులు పట్టించుకోకపోవడంతో మక్కజొన్న పంట ఎండిపోతున్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని అక్కల్‌చెడ శివారు లచ్చిరాంతండాకు చెందిన మాలోత్ రాజ్‌కుమార్ విద్యుత్‌ను నమ్ముకొని తన ఐదెకరాల వ్యవసాయ భూమిలో మక్కజొన్న పంట సాగు చేశాడు. ఈ క్రమంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయింది. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లగా.. రెండు నెలలుగా దాటవేస్తున్నారని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. నీరందక మక్కజొన్న చేను ఎండిపోయి భూమి నెర్రెలువారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షల రూపాయల పంట నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను రిపేరు చేయాలని కోరారు. ఈ విషయమై ఏఈని వివరణ కోరే ప్రయత్నం చేయగా.. తాను సమావేశంలో ఉన్నానని తెలిపారు.